25-09-2020 ఉదయము మురళి ఓంశాంతి బాప్‌దాదా మధువనము

# " మధురమైన పిల్లలారా - మీ పై మీరే కృప చూపుకోవాలి. చదువులో గ్యాలప్ చేయండి ( వేగము పెంచండి ) ఏవైనా వికర్మలు చేసి మీ రిజిష్టరును పాడు చేసుకోకండి "

**ప్రశ్న :-** ఈ ఉన్నతమైన చదువులో ఉత్తీర్ణులయ్యేందుకు మీకు ఏ ముఖ్య శిక్షణ లభిస్తుంది? అందుకు ఏ విషయం పై విశేషమైన గమనముంచాలి?

**జవాబు :-** ఈ చదువులో పాస్ అయ్యేందుకు కనులు చాలా చాలా పవిత్రంగా ఉండాలి. ఎందుకంటే ఈ కళ్ళు మోసము చేస్తాయి. ఇవే క్రిమినల్(వికారి)గా అవుతాయి. శరీరాన్ని చూచుట వలనే కర్మేంద్రియాలలో చంచలత వస్తుంది. కనుక కనులు ఎప్పుడూ క్రిమినల్‌గా ఉండరాదు. పవిత్రంగా అయ్యేందుకు సోదరీ – సోదరులుగా ఉండండి. స్మృతియాత్ర పై పూర్తి గమనమివ్వండి.

**పాట :- ధైర్యము వహించు మనసా!..... (ధీరజ్ ధర్ మనువా!....)**

**ఓంశాంతి.** ఓంశాంతి అని ఎవరు చెప్పారు? అనంతమైన తండ్రి అనంతమైన పిల్లలకు చెప్తున్నారు. ఎవరైనా మనిషి అనారోగ్యంగా ఉంటే అతనికి ధైర్యము ఇవ్వబడ్తుంది – ధైర్యంగా ఉండండి మీ దుఃఖాలన్నీ దూరమైపోతాయని అతనిని సంతోషపర్చేందుకు ధైర్యము ఇవ్వబడ్తుంది. ఇప్పుడవి హద్దులోని విషయాలు. ఇది అనంతమైన విషయము. వీరికి ఎంతమంది పిల్లలుంటారు! అందరిని దుఃఖము నుండి విడిపించాలి. ఇది కూడా పిల్లలైన మీకు మాత్రమే తెలుసు. మీరిది మర్చిపోరాదు. సర్వులకు సద్గతినిచ్చేందుకు తండ్రి వచ్చారు. అందరి సద్గతిదాత అన్నప్పుడు అందరూ దుర్గతిలో ఉన్నారని అర్థము. పూర్తి ప్రపంచములోని మనుష్యమాత్రులు, వారిలో కూడా ముఖ్యంగా భారతదేశములోని వారని చెప్పబడ్తుంది. ముఖ్యంగా మీరు సుఖధామంలోకి వెళ్తారు. మిగిలినవారంతా శాంతిధామానికి వెళ్తారు. తప్పకుండా ఒకప్పుడు మనము సుఖధామంలో ఉండేవారమని అప్పుడు ఇతర ధర్మాలవారు శాంతిధామంలో ఉండేవారని మీ బుద్ధిలోకి వస్తుంది. బాబా వచ్చి భారతదేశాన్ని సుఖధామంగా చేశారు. కనుక ప్రచారం కూడా ఇలా చేయవలసి ఉంటుంది. ప్రతి 5000 సంవత్సరాల తర్వాత నిరాకార శివబాబా వస్తారని అర్థం చేయించాలి. వారు సర్వుల పిత మిగిలినవారంతా సోదరులు. తండ్రి నుండి ఆస్తి తీసుకునేందుకు సోదరులే పురుషార్థము చేస్తారు. అంతేకాని తండ్రులు పురుషార్థము చెయ్యరు. అందరూ తండ్రులే అయితే ఆస్తి ఎవరి నుండి తీసుకుంటారు? సోదరుల నుండి తీసుకుంటారా? ఇది జరగదు. ఇది చాలా సహజమైన విషయమని మీకు తెలుసు. సత్యయుగంలో ఒక్క దేవీ దేవతా ధర్మము మాత్రమే ఉంటుంది. మిగిలిన ఆత్మలందరూ ముక్తిధామానికి వెళ్ళిపోతారు. ప్రపంచ చరిత్ర–భూగోళాలు పునరావృతమవుతాయని అన్నప్పుడు తప్పకుండా ఒకే చరిత్ర–భూగోళాలు ఉంటాయి. అదే పునరావృతమవుతూ ఉంటుంది. కలియుగము తర్వాత మళ్ళీ సత్యయుగము వస్తుంది. రెండిటి మధ్యలో మళ్ళీ తప్పకుండా సంగమ యుగము కూడా ఉంటుంది. దీనిని సుప్రీమ్ పురుషోత్తమ కళ్యాణకారి యుగమని అంటారు. ఇప్పుడు మీ బుద్ధికి వేయబడిన తాళం తెరవబడింది. కనుక ఇది చాలా సహజమైన విషయమని అర్థము చేసుకున్నారు. క్రొత్త ప్రపంచము, పాత ప్రపంచమని అంటారు. పాత వృక్షములో ఆకులు తప్పకుండా చాలా ఉంటాయి. క్రొత్త వృక్షములో ఆకులు కొద్దిగానే ఉంటాయి. అది సతోప్రధాన ప్రపంచము, దీనిని తమోప్రధాన ప్రపంచమని అంటారు. మీలో కూడా నెంబరువార్

పురుషార్థానుసారము బుద్ధికి వేయబడిన తాళం తెరవబడింది. ఎందుకంటే అందరూ యదార్థ రీతిలో ఒకే విధంగా తండ్రిని స్మృతి చేయరు. కనుక ధారణ కూడా ఒకే విధంగా చేయరు. తండ్రి పురుషార్థము చేయిస్తారు. కాని వారి భాగ్యములో ఉండదు. డ్రామానుసారము ఎవరైతే బాగా చదువుకొని, చదివిస్తారో, తండ్రికి సహయోగులుగా అవుతారో ఎట్టి పరిస్థితిలోనైనా వారే ఉన్నత పదవిని పొందుతారు. పాఠశాలలో కూడా తాము ఎన్ని మార్కులతో పాస్ అవుతారో విద్యార్థులు కూడా అర్థం చేసుకుంటారు. తీవ్ర వేగంతో వెళ్ళేవారు చాలా వేగంగా పురుషార్థము చేస్తారు. ఎలాగైనా పాస్ అవ్వాలని ట్యూషన్ చెప్పించుకునేందుకు ప్రత్యేక టీచరును ఉంచుకుంటారు. ఇక్కడ కూడా చాలా గ్యాలప్ చేయాలి. స్వయం పై కృప చూపుకోవాలి. ఇప్పుడు శరీరం వదిలితే ఈ పరిస్థితిలో మాకు ఏ పదవి లభిస్తుందని బాబాను ఎవరైనా అడిగితే బాబా తక్షణం సమాధానం చెప్తారు. ఇది చాలా సులభంగా అర్థము చేసుకునే విషయం. హద్దులోని విద్యార్థి ఎలా అర్థము చేసుకుంటాడో అలా బేహద్‌లోని విద్యార్థి కూడా అర్థము చేసుకోగలడు. క్షణ క్షణము మన ద్వారా ఏ తప్పులు జరుగుతాయో, వికర్మలు జరుగుతాయో, బుద్ధి ద్వారా అర్థము చేసుకోగలరు. రిజిస్టర్ పాడవుతే రిజల్ట్ కూడా అలాగే వెలువడ్తుంది. ప్రతి ఒక్కరు తమ రిజిస్టరును ఉంచుకోవాలి. వాస్తవానికి డ్రామానుసారము అంతా నిర్ణయింపబడి ఉంటుంది. మా రిజిస్టర్ చాలా పాడయిందని స్వయం కూడా అర్థము చేసుకుంటారు. అర్థము చేసుకోకుంటే బాబా తెలియజేయగలడు. పాఠశాలలో రిజిస్టరు మొదలైనవన్నీ ఉంచడం జరుగుతంది. ఈ రిజిస్టరు గురించి అయితే ప్రపంచములో ఎవ్వరికీ తెలియదు. దీని పేరే గీతా పాఠశాల వేద పాఠశాల అని ఎప్పుడూ అనరు. వేదాలు, ఉపనిషత్తులు, గ్రంథ్ (సిక్కుల గ్రంథము) మొదలైనవాటిని చదివే వాటిని పాఠశాల అని అనరు. పాఠశాలలో ముఖ్య ఉద్దేశ్యముంటుంది. మేము భవిష్యత్తులో ఇలా అవుతామని ఒక లక్ష్యముంటుంది. ఎవరైనా వేద శాస్త్రాలు చాలా చదువుకుంటే వారికి కూడా బిరుదులు లభిస్తాయి. సంపాదన కూడా జరుగుతుంది. కొందరైతే చాలా సంపాదిస్తారు. కాని అది అవినాశి సంపాదన కాదు. ఎందుకంటే అది వెంట రాదు. ఈ సత్యమైన సంపాదన జతలో వస్తుంది. మిగిలినవన్నీ సమాప్తమైపోతాయి. మనము చాలా చాలా సంపాదన చేసుకుంటున్నామని పిల్లలైన మీకు తెలుసు. మనము విశ్వానికి యజమానులుగా అవ్వగలము. సూర్యవంశీ రాజ్యములో పిల్లలు తప్పకుండా సింహాసనం పై కూర్చుంటారు. ఇది చాలా శ్రేష్ఠమైన పదవి. పురుషార్థము చేసి రాజ్య పదవిని పొందుతామని మీరు కలలో కూడా ఊహించలేదు. దీనిని రాజయోగమని అంటారు. అది బ్యారిస్టరు యోగము, డాక్టరు యోగము. చదువు, చదివించేవారు ఇరువురూ గుర్తుంటారు. ఇక్కడ కూడా ఇది సహజ స్మృతి. ఇందులోనే శ్రమ ఉంది. స్వయాన్ని దేహి-అభిమానిగా భావించవలసి వస్తుంది. ఆత్మలోనే సంస్కారాలు నిండుతాయి. చాలా మంది మేము శివబాబాను పూజించేవారమని అంటూ అంటారు, కాని ఎందుకు పూజ చేస్తారో కూడా వారికి తెలియదు. ఆ శివుడినే శివబాబా (తండ్రి) అని అంటారు. ఇక ఇతరులెవ్వరినీ బాబా(తండ్రి) అని అనరు. హనుమంతుడు, గణేశుడు మొదలైనవారిని పూజిస్తారు. బ్రహ్మకు పూజలు జరగవు. అజమీర్‌లో కేవలం బ్రహ్మ మందిరముంది. అక్కడున్న కొద్దిమంది బ్రాహ్మణులు మాత్రమే పూజిస్తూ ఉండవచ్చు. కాని బ్రహ్మకు గాయనము మొదలైనవేవీ లేవు. శ్రీకృష్ణుడు, లేక లక్ష్మీనారాయణులకు ఎంత మహిమ ఉంది! బ్రహ్మ ఈ సమయంలో పతితుడు కనుక అతనికి మహిమ లేదు. తర్వాత బాబా వచ్చి ఇతనిని దత్తు తీసుకుంటారు. ఇది కూడా చాలా సహజము. కావున తండ్రి పిల్లలకు అనేక రకాలుగా అర్థము చేయిస్తారు. శివబాబా మాకు వినిపిస్తున్నారని బుద్ధిలో ఉండాలి. వారు మనందరికీ తండ్రి, టీచరు, గురువు కూడా అయ్యారు. జ్ఞానసాగరులైన శివబాబా మనలను చదివిస్తున్నారు. ఇప్పుడు పిల్లలైన మీరు త్రికాలదర్శులుగా అయ్యారు. మీకు జ్ఞాన మూడవ నేత్రము లభిస్తుంది. ఆత్మ అవినాశి అని కూడా మీకు తెలుసు. ఆత్మల తండ్రి

కూడా అవినాశియే. ఇది కూడా ప్రపంచములో ఎవ్వరికీ తెలియదు. వారంతా బాబా మమ్ములను పతితుల నుండి పావనముగా చేయండని పిలుస్తూనే ఉంటారు. మీరు వచ్చి ప్రపంచ చరిత్ర-భూగోళము గురించి వినిపించమని ఎవరూ పిలువరు. ఇది బాబాయే స్వయంగా వచ్చి – పతితుల నుండి పావనంగా, మళ్లీ పావనము నుండి పతితంగా ఎలా అవుతారో వినిపిస్తారు. చరిత్ర ఎలా రిపీట్ అవుతుందో కూడా బాబా తెలియచేస్తారు. ఇది 84 జన్మల చక్రము మనము పతితులుగా ఎందుకు అయ్యాము? తిరిగి పావనమై ఎక్కడకు వెళ్ళాలనుకుంటాము? మనుష్యులైతే సన్యాసులు మొదలైనవారి వద్దకు వెళ్ళి మనసుకు శాంతి ఎలా లభిస్తుందని అడుగుతారు. అంతేగాని సంపూర్ణ నిర్వికారులుగా, పావనంగా ఎలా అవ్వాలని అడగరు. అలా అడిగేందుకు సిగ్గు పడ్తారు. ఇప్పుడు తండ్రి అర్థం చేయించారు – "మీరందరూ భక్తులు. నేను భగవంతుడను, వరుడను. మీరందరూ వధువులు మీరంతా నన్ను స్మృతి చేస్తారు నేను చాలా సుందరమైన బాటసారిని. ప్రపంచములోని మనుష్యులందరినీ సుందరంగా తయారు చేస్తాను. ప్రపంచ అద్భుతం స్వర్గమే. ఇక్కడ 7 అద్భుతాలను లెక్కిస్తారు. అక్కడ ప్రపంచ అద్భుతం స్వర్గము ఒక్కటే, తండ్రి కూడా ఒక్కరే. స్వర్గము కూడా ఒక్కటే. దానినే మనుష్యులందరూ స్వర్గాన్నే స్మృతి చేస్తూ ఉంటారు. ఇక్కడ అద్భుతమైనది ఏదీ లేదు. ఇప్పుడు సుఖమును ఇచ్చే రోజులు రానున్నాయని పిల్లలకు ధైర్యముంది.

ఈ పాత ప్రపంచమైతే వినాశనమౌతే స్వర్గ రాజ్య పదవి లభిస్తుందని మీరు భావిస్తారు. ఇప్పుడు ఇంకా రాజధాని స్థాపన అవ్వలేదు. ప్రజలు తయారవుతూ ఉంటారు. పిల్లలు పరస్పరములో సేవ ఎలా వృద్ధి చేయాలి? అందరికీ సందేశమును ఎలా ఇవ్వాలి? అని పరస్పరము చర్చించుకుంటూ ఉంటారు. తండ్రి ఆది సనాతన దేవీ దేవతా ధర్మాన్ని స్థాపన చేస్తారు. మిగిలిన ధర్మాలన్నింటిని వినాశనము చేయిస్తారు. మరి ఇటువంటి తండ్రిని స్మృతి చేయాలి కదా. ఆ తండ్రి మనలను రాజ్య తిలకానికి హక్కుదారులుగా చేసి మిగిలిన వారందరిని వినాశనం చేయిస్తారు. ప్రాకృతిక ఆపదలు కూడా డ్రామాలో నిర్ణయించబడి ఉన్నాయి. ఇవి లేకుండా ప్రపంచం వినాశనం అవ్వదు. తండ్రి చెప్తున్నారు – ఇప్పుడు మీ పరీక్ష చాలా సమీపంగా ఉంది. మృత్యులోకము నుండి అమరలోకానికి బదిలీ అవ్వాలి. ఎంత బాగా చదువుకొని చదివిస్తారో అంత శ్రేష్ఠమైన పదవిని పొందుతారు. ఎందుకంటే మీ ప్రజలను మీరే తయారు చేసుకుంటారు. పురుషార్థము చేసి అందరి కళ్యాణం చేయాలి. దానము ఇంటి నుండే ఆరంభమవుతుంది. ఇది నియమము. మొదట బంధుమిత్రులు, వంశము వారు, మొదలైనవారే వస్తారు. తర్వాత ప్రజలు వస్తారు. ప్రారంభంలో కూడా అలాగే జరిగింది. మెల్లమెల్లగా వృద్ధి చెందుతూ వచ్చింది. తర్వాత పిల్లలు నివసించుటకు పెద్ద భవనం తయారయింది. దానికి ఓం నివాస్ అని పేరు పెట్టారు. పిల్లలు వచ్చి చదవడం ప్రారంభించారు. ఇదంతా డ్రామాలో రచింపబడి ఉంది. ఇవి మళ్లీ రిపీట్ అవుతుంది. దీనిని ఎవ్వరూ మార్చలేరు. ఈ చదువు ఎంతో శ్రేష్ఠమైనది. స్మృతియాత్రయే ముఖ్యమైనది. ముఖ్యంగా కనులే ఎక్కువగా మోసం చేస్తాయి. కనులు వికారిగా అయినప్పుడు శరీరములోని కర్మేంద్రియాలు చంచలమౌతాయి. ఎవరైనా అందమైన అమ్మాయిని చూశారంటే చాలు వారిలో చిక్కుకునేస్తారు. ఇలాంటి కేసులు ప్రపంచంలో చాలా జరుగుతున్నాయి. గురువులకు కూడా వికారీ దృష్టి వచ్చేస్తుంది. ఇక్కడ వికారి దృష్టి ఏమాత్రము ఉండరాదని తండ్రి చెప్తున్నారు. సోదరీ-సోదరులుగా ఉంటేనే పవిత్రంగా ఉండగలరు. మనుష్యులకు ఈ విషయాలేం తెలుసు? అందుకే వారు హేళన చేస్తారు. శాస్త్రాలలో అయితే ఈ విషయాలే లేవు. తండ్రి చెప్తున్నారు – ఈ జ్ఞానము ప్రాయః లోపమైపోతుంది. తర్వాత ద్వాపర యుగము నుండి ఈ శాస్త్రాలు మొదలైనవి తయారయ్యాయి. అల్ఫ్/అల్లాను స్మృతి చేస్తే మీ వికర్మలు వినాశనమౌతాయనే ముఖ్యమైన విషయాన్ని ఇప్పుడు తండ్రి చెప్తున్నారు. స్వయంను ఆత్మగా భావించండి. మీరు 84 జన్మల చక్రము చుట్టి వచ్చారు ఇప్పుడు మళ్లీ మీ ఆత్మ దేవతగా అవుతూ ఉంది. ఈ చిన్న ఆత్మలో 84 జన్మల

అవినాశి పాత్ర నిండి ఉంది. అద్భుతము కదా. ఇటువంటి విశ్వములోని అద్భుతం గురించిన విషయాలు తండ్రే వచ్చి అర్థము చేయిస్తారు. కొందరికి 84 జన్మల పాత్ర, కొందరికి 50-60 జన్మల పాత్ర ఉంది. పరమపిత పరమాత్మకు కూడా పాత్ర లభించింది. డ్రామానుసారము ఇది అనాది, అవినాశి డ్రామా. ఎప్పుడు ప్రారంభమయిందో, ఎప్పుడు సమాప్తమౌతుందో ఎవ్వరూ చెప్పలేరు. ఎందుకంటే ఇది అనాది, అవినాశి డ్రామా. ఈ విషయాలు ఎవ్వరికీ తెలియవు. మంచిది.

**మధురాతి మధురమైన అపురూపమైన పిల్లలకు మాత - పిత, బాప్‌దాదాల ప్రియస్మృతులు మరియు గుడ్‌మార్నింగ్ ఆత్మిక పిల్లలకు ఆత్మిక తండ్రి నమస్తే.**

**ధారణ కొరకు ముఖ్య సారము :-**

1. ఇప్పుడు పరీక్షల సమయం చాలా దగ్గరగా ఉంది. కనుక పురుషార్థము చేసి తమ కళ్యాణము, అందరి కళ్యాణము చేయాలి. చదవాలి, చదివించాలి. దానము ఇంటి నుండే ప్రారంభమౌతుంది.
2. దేహీ-అభిమానులుగా అయి అవినాశి సత్యమైన సంపాదన జమ చేసుకోవాలి. మీ రిజిస్టరును ఉంచుకోవాలి. రిజిస్టరు చెడిపోయే విధంగా ఏ వికర్మలు చేయరాదు.

## వరదానము:- "నిమిత్తమనే స్మృతిద్వారా మాయ ప్రవేశించే ద్వారాన్ని మూసేసే డబల్‌లైట్ భవ."

ఎవరైతే స్వయాన్ని సదా నిమిత్తంగా భావించి నడుస్తారో వారికి డబల్‌లైట్ స్థితి స్వతహాగా అనుభవమవుతుంది. చేసి చేయించేవారు చేయిస్తున్నారు. నేను నిమిత్తము అనే స్మృతి ద్వారానే సఫలత లభిస్తుంది. మైపన్ (నాది) వచ్చిందంటే మాయ ప్రవేశించే గేటు తెరుచుకుంటుంది. నిమిత్తమని భావించడం అనగా ఆ గేటు మూసేయడం. కనుక నిమిత్తమని భావించినందున మాయాజీతులుగా అవుతారు, డబల్‌లైట్‌గా కూడా అవుతారు. దీనితో పాటు సఫలత కూడా తప్పకుండా లభిస్తుంది. ఈ స్మృతియే నంబర్‌వన్(ఫస్టు నంబరు)కు తీసుకెళ్ళేందుకు ఆధారమవుతుంది.

## స్లోగన్:- " ప్రతి పనిని త్రికాలదర్శులుగా అయి చేస్తే సఫలత సహజంగా లభిస్తూ ఉంటుంది. "